ప్రజాశక్తి

శనివారం 22 జూన్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మరోసారి పంజా

- అతిసారతో ఒకరు మృతి, 26 మందికి అస్వస్థత





జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులు; షేర్ మహ్మద్‌పేటలో కలెక్టర్, ఎంఎల్‌ఎ పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట, వత్సవాయి : అతిసార మరోసారి పంజా విసిరింది. గత నెలలో విజయవాడ అతిసారతో 9 మంది మరణించడం, 70 మందికిపైగా అస్వస్థతకు గురికావడం వంటి ఘటన మరవకముందే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార ప్రబలింది. ఈవ్యాధిబారిన పడి ఒకరు మృతి చెందగా, 26 మంది మంది వరకు ఆస్పత్రి పాలయ్యారు. జగ్గయ్యపేట శాంతినగర్‌కు చెందిన సత్తు శివన్నా రాయణ (38) వాంతులు, విరోచనాలతో గురువారం మృతిచెందాడు. జగ్గయ్యపేట పట్టణంలో ఐదుగురు, మండలంలోని షేర్ మహమ్మద్‌పేటలో 8 మంది, చిల్లకల్లులో ఇద్దరు, రామచంద్రునిపేట ఒకరు, జయంతిపురంలో ఒకరు, వత్సవాయి మండలం (మిగతా 2లో)

ప్రాణాలు పోతున్నా...

గుణపాఠాలు నేర్వరా..!!

- విజయవాడ ఘటన మరువక ముందే జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రబలిన అతిసార

ప్రజాశక్తి - విజయవాడ : అతిసారతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార ప్రబలి ఒకరు మరణించడం, 26 మంది అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్ పేట గ్రామంలోని మంచినీటి చెరువు నీటిని ఎటువంటి శుద్ధి చేయకుండానే కలుషిత నీటినే నేరుగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు సరఫరా చేయడం, ఆ నీటినే ప్రజలు తాగడం వల్ల పలువురు అతిసార బారిన పడ్డారని ఆ గ్రామస్తులు స్వయంగా కలెక్టర్ డిల్లీరావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే రీతిలో మిగిలిన గ్రామాల్లో కూడా కలుషిత నీటిని సరఫరా చేసి, వాటిని తాగడం వలనే వాంతులు, విరోచనాలతో పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పంచాయతీల్లో మంచినీటి సరఫరా తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 63 రోజుల నుంచి అతిసార కేసులు నమోదవుతూనే ఉన్నాయని స్వయంగా స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. విజయవాడ మొగల్రాజపురం, సింగ్‌నగర్, కండ్రిక తదితర ప్రాంతాల్లో గత నెల (మిగతా 2లో)

ఎంఎల్‌ఎల ప్రమాణ స్వీకారం

- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి 14 మంది

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన శాసనసభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని అమరావతిలోని అసెంబ్లీలో రాష్ట్రంలోని శాసనసభ్యులతోపాటు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి ఎన్నికైన కూటమి ఎంఎల్‌ఎలు 14 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారాన్ని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు టివిల్లో ఎంతో ఆసక్తిగా తిలకించారు. అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. రెండు జిల్లాల్లో 14 అసెంబ్లీ స్థానాలను టిడిపి, జనసేన, బిజెపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. మూడు పార్టీల నుంచి నియోజకవర్గాల్లో గెలుపొందిన వారు ఎంఎల్‌ఎలుగా ప్రమాణం చేశారు. కృష్ణాజిల్లా బందరు నుంచి కొల్లు రవీంద్ర, పెడన నుంచి కాగిత కృష్ణప్రసాద్, పామర్రు నుంచి వర్ల కుమార్ రాజా, పెనమలూరు నుంచి బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ నుండి వెనిగండ్ల రాము టిడిపి శాసనసభ్యులుగా, అవనిగడ్డ నుంచి మండలి బుద్ధ ప్రసాద్ (జనసేన) ఎంఎల్‌ఎగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు నుండి గద్దె రామమోహనరావు, విజయవాడ సెంట్రల్ బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం నుండి వసంత కృష్ణప్రసాద్, నందిగామ నుంచి తంగిరాల సౌమ్య, తిరువూరు నుంచి కొలికపూడి శ్రీనివాస్, జగ్గయ్యపేట నుంచి శ్రీ రాంతాతయ్య టిడిపి శాసనసభ్యులుగా, విజయవాడ పశ్చిమ నుంచి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) బిజెపి ఎంఎల్‌ఎగా ప్రమాణ స్వీకారం చేశారు. వారితో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు.



కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)



మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ)



వసంత వెంకటకృష్ణప్రసాద్ (మైలవరం)



బోండా ఉమామహేశ్వరరావు (సెంట్రల్)



తంగిరాల సౌమ్య (నందిగామ)



కాగిత కృష్ణప్రసాద్ (పెడన)




వర్ల కుమార్ రాజా (పామర్రు)



బోడే ప్రసాద్ (పెనమలూరు)



శ్రీరాంతాతయ్య (జగ్గయ్యపేట)



గద్దె రామ్మోహన్ (తూర్పు)



వెనిగండ్ల రాము (గుడివాడ)



కొలికపూడి శ్రీనివాస్ (తిరువూరు)



యార్లగడ్డ వెంకట్రావు (గన్నవరం)



సుజనాచౌదరి (వెస్ట్)

నూతన డిజిపిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. ద్వారకా తిరుమలరావును శుక్రవారం కష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



నూతన డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్‌పి

యోగాతో శరీరం, మనసు అనుసంధానం

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : యోగాతో మానసిక ఉపశమనం లభిస్తుందని, శరీరాన్ని మనసును అనుసంధానం చేసే చక్కని ప్రక్రియ యోగా అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎస్పీలతో కలిసి మంత్రి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం మన పూర్వీకులు మనకు అందించిన ఒక గొప్ప వరం (మిగతా 2లో)



యోగా చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

యునిడో అసెస్‌మెంట్ బందంతో వియంసి కమిషనర్ భేటీ

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో యునిడో ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ ఫెసిలిటీ (జిఇఎఫ్) నిధులతో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యుఎన్ఐడిఒ) సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ (ఎస్‌సిఐఎపి) ప్రాజెక్టులో భాగంగా సుమారు రూ.11 కోట్లతో విజయవాడ నగరపాలక సంస్థ నగర పరిధిలో ఉన్న ఎస్టీపీలు మరియు డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లను అభివద్ధి పరిచి, పర్యావరణ హితమైన బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాట్లు చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ ప్రభావాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆ బందానికి తెలిపారు. యునిడో ప్రతినిధులు విజయవాడ నగర పరిధిలో ఉన్న ఎస్‌టిపిలను సందర్శించారు. యూనిడో బందం బిఒడి లెవెల్స్ (కాలుష్యం) తక్కువ ఉన్నట్లు తెలిపింది.



ఆరోగ్యానికి సులువైన మార్గం యోగా

మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజాశక్తి - విజయవాడ : మన ఘన వారసత్వ సంపద యోగా ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీరోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్.. అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్‌బీ తిరువూరు, ఎచ్చెర్ల శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఎన్.ఈశ్వరరావుబీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్‌బీ ఆయుష్ కమిషనర్ డా. ఎస్‌బీ రాజేంద్రకుమర్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా. జి.లక్ష్మీశ, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దఢంగా, శక్తిమంతంగా ఉండాలని స్వామి వివేకానంద అన్నారని గుర్తుచేశారు. శరీరంతో పాటు మనసు శక్తిమంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కష్ణబాబు మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా సాధన అవసరమని, ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎంపీ సి.ఎం.రమేష్ మాట్లాడుతూ గౌరవ ప్రధాని చొరవ కారణంగా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగా విశిష్టతను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివరించారు. ప్రకతి వైద్యులు మంతెన సత్యనారాయణరాజు సారథ్యంలో యోగాసనాల సాధన జరిగింది. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫార్మసీస్ అండ్ డాక్టర్స్ వెబ్‌సైట్‌ను, ఆశా/ఏఎన్ఎంల కోసం రూపొందించిన శిక్షణ పుస్తకాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కోలవెన్ను ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, మంతెన ఆశ్రమ విద్యార్థులు, నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రత్యేక యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వెంకటకష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ అధికారి డా. పి.సుకన్య పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

మరోసారి పంజా

మక్కపేటలో నలుగురు, వత్సవాయి ఒకరు, డబ్బాకుపల్లిలో ఒకరు, చిట్యాలలో ఒకరు, మంగొల్లులో ఒకరు, దేచుపాలెంలో ఒకరు అతిసార బారినపడ్డారు. బాధితులు వాంతులు, విరోచనాలతో జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి, గాంధీ, వెంకట సన్నీ ఆస్పత్రులతోపాటు విజయవాడ గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రుల్లో బాధితులు చికిత్స పొందుతున్నారు. మరికొందరు తెలంగాణా రాష్ట్రం ఖమ్మంలో చికిత్స పొందుతున్నారు. అలాగే వత్సవాయి మండలం మక్కపేట, చిట్యాల, దేచుపాలెం, మంగొల్లు, గ్రామాల్లో అతిసార ప్రబలింది. బాధితులు జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు శివన్నారాయణ మూడు రోజుల క్రితం వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ఓ ఆర్ఎంపి వద్దకు వెళ్లాడు. మెరుగైన ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. పట్టణంలో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళుతుండగా, మార్గమధ్యంలో మరణించాడు. వాచ్‌మన్‌గా పనిచేస్తున్న ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మతుని అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి.

వివిధ ఆస్పత్రుల్లో 26 మందికి చికిత్స

అతిసార ప్రబలి 26 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో 14 మంది జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రితోపాటు పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో 8 మంది కోలుకుని ఇళ్లకు వెళ్లారు. మరో నలుగురిని మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాస్పతికి తరలించినట్లు బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఎం.విజయలక్ష్మి (జగ్గయ్యపేట), వై.కీర్తి, డి.గౌతమి, టి.నాగలక్ష్మి, వై.మరియమ్మ (వత్సవాయి మండలం మక్కపేట), సిహెచ్.మహా లక్ష్మయ్య (వత్సవాయి మండలం చిట్యాల), పి.దివ్యశ్రీ (వత్సవాయి మండలం కాకరవాయి), షేక్ నాగుర్‌బీ (వత్సవాయి మండలం మంగొల్లు), జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేటకు చెందిన జి చంద్రశేఖర్, సుజాత, పూజ, త్రివేణి, కవిత ఉన్నారు.

శరీరం, మనసును అనుసంధానించేది యోగా

యోగ అన్నారు. మన జీవన విధానంలో యోగాను అలవర్చుకొని పాటిస్తే ఆరోగ్య సమస్యలతోపాటు మానసిక రుగ్మతలు తొలగించుకుని ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందన్నారు. విస్తతంగా యోగా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తు ందని స్పష్టం చేశారు. 2014లో ప్రధాని మోడీ ఐక్యరాజ్యసమితిలో పెట్టి యోగాను ప్రపంచవ్యాప్తం చేశారని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపురావడానికి ఇది దోహదం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు జీవన విధానంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ యోగ గొప్ప ఆరోగ్య సాధనం అన్నారు. కోవిడ్ అనంతర పరిస్థితులు మన జీవన శైలిలో మార్పుల కారణంగా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలికి యోగ దోహదం చేస్తుందన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ యోగాను ఆరోగ్య సాధనంగా మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.చంద్రశేఖర రావు, ఏఎస్పిలు జి. వెంకటేశ్వరరావు, ఎస్‌విడి ప్రసాద్, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ బి.కల్పన కటాక్షం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, చీఫ్ కోచ్ ఝాన్సీ, తాసిల్దారు తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గుణపాఠాలు నేర్వరా..!!

మూడో వారంలో అతిసార సోకి 9 మంది వరకూ మృత్యువాతపడగా, 70 మందికిపైగా అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. విజయవాడ నగరంలోని పకీర్‌గూడెం నుంచి బోర్ వాటర్‌ను లిఫ్ట్ చేసి, శిథిలమైన పైప్‌ల ద్వారా సరఫరా చేసే క్రమంలో లీకేజీల వద్ద డ్రైనేజీ నీరు చేరి కలుషితం కావడం, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల క్లీనింగ్ కూడా లేకపోవడం, సరిగా శుద్ధి చేయకపోవడం, పకీర్‌గూడెం బోరువాటర్‌కు సమీపంలో బందరు కాల్వ మురుగు చేరి, భూగర్భజలాలు కలుషితం కావడం వల్ల నగరంలో అతిసార ప్రబలింది. ఆ సమయంలో ప్రజల నుంచి, సిపిఎం నాయకుల నుంచి ఎదరైన తీవ్రమైన నిరసన కారణంగా బోర్ వాటర్ సరఫరాను నిలుపుదల చేసి, శుద్ధి చేసిన కృష్ణానది వాటర్‌ను కొద్ది రోజల పాటు ట్యాంకర్ల ద్వారా నగరపాలక సంస్థ అధికారులు సరఫరా చేయించి, చేతులు దులుపుకున్నారు. మొగల్రాజపురం, కండ్రిక ఏరియాల్లో పలు నీటి శాంపిల్స్ తీసి, పరీక్షల కోసం గుంటూరు, హైదరాబాద్ పంపారు. కానీ ఆ నివేదికలను నేటికీ వెల్లడించకపోవడం గమనార్హం. అంతేగాక మృతి చెందిన వారి కుటుంబాలకు అటు ప్రభుత్వంగానీ, ఇటు ప్రజాప్రతినిధులు, అధికారులుగానీ ఒక్క నయాపైసా సాయం చేయలేదు. కనీసంగా వైద్యం చేయించుకున్న వారిని పలకరించిన వారులేరు. ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన శుద్ధి చేసిన కృష్ణానది నీటిని పైప్‌లైన్ ద్వారా సరఫరా చేసే ప్రక్రియను విస్మరించడం వల్ల ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి.

కృష్ణాజలాల సరఫరా వాగ్దానాలకే పరిమితం

విజయవాడ నగరంతోపాటు జగ్గయ్యపేట పట్టణం, పరిసర గ్రామాల ప్రజలకు శుద్ధిచేసిన కృష్ణానది నీటిని సరఫరా చేస్తామన్న ఆయా ప్రభుత్వాల వాగ్దానాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. ప్రతి ఎన్నికల సమయంలో నీటి సరఫరా వ్యవహారం ఆయా పార్టీల అభ్యర్థులకు ఎన్నికల ప్రచార అస్త్రంగా ఉపయోగపడుతోంది. కానీ ఎన్నికలైన తర్వాత దానిని పూర్తిగా విస్మరిస్తున్నారు. అతిసార, ఇతర వ్యాధుల బారిన పడి ప్రజలు మృత్యువాతపడితేనో లేదా రోగాల బారిన పడితేనో తప్ప ప్రభుత్వాలు స్పందించడంలేదు. ఘటన జరిగిన రెండు, మూడు రోజులు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హడావుడి చేసి ఆ తర్వాత పూర్తిగా విస్మరిస్తున్న ఫలితంగానే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన, మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచి, రక్షిత నీటిని సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి కార్మికులతో యోగాసనం

ప్రజాశక్తి - విజయవాడ : యోగాసనాల ప్రయోజనాలు గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ రూరల్ మండలం పరిధిలోని పాతపాడు సుబ్బన్న చెరువు వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులతో యోగాసనాలు అభ్యసించి వేడుకల్లో భాగస్వామ్యులను చేశారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సునీత మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిషన్ అమత్ సరోవర్ కింద అభివద్ధి చేసిన 77 చెరువుల వద్ద యోగా దినోత్సవాన్ని నిర్వహించి యోగాసనాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.



విమానాశ్రయంలో భద్రతపై సమీక్ష



మాట్లాడుతున్న విజయవాడ సిపి పీహెచ్డీ రామకృష్ణ, పక్కన ఎస్పి అద్నాన్ నయీం అస్మి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ భద్రత సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) కు అప్పగించడంపై పోలీసు ఉన్నతాధికారులు శుక్రవారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. విజయవాడ సిపి రామకృష్ణ, జిల్లా ఎస్పీ నయీం తదితరులు విమానాశ్రయంలో భద్రతపై చర్చించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ భద్రత ఏర్పాట్లను జూలై 2 వ తేదీ నుండి సిఐఎస్ఎఫ్ వారికి అప్పగిస్తున్న నేపథ్యంలో, పాటించవలసిన విధివిధానాలు, అనుసరించ వలసిన నియమ నిబంధనలు తెలిపారు. ఇప్పటివరకు స్థానిక పోలీసులు, స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్, ఏపీఎస్పీ ఆక్టోపస్ ఇతర సెక్యూరిటీ విభాగాలు ఎలాంటి భద్రత, నియమ నిబంధనలు అందించాయి, ఇకపై ఎలాంటి నియమాలను పాటించాలి అన్నదానిపై చర్చించారు. ఇప్పుడు సిఐఎస్ఎఫ్ వారికి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అప్పగిస్తే ఏ విభాగాల వద్ద ఏ విధమైన చర్యలు తీసుకోవాలో వివరించారు. విమానాశ్రయానికి నిరంతరం అనేకమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు కనుక భద్రతాపరంగా తీసుకోవలసిన అదనపు చర్యలు, భద్రత లో స్థానిక పోలీసుల సహకారం ఎంత మేర వినియోగించాలి అన్న విషయాలు సమీక్షించారు. ఇతర భవిష్యత్ ప్రణాళికలు గూర్చి నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ శివకుమార్ పాండే ,పోలీస్, సిఐఎస్ఎఫ్, ఆక్టోపస్, ఎస్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అనగానికి అభినందనలు


ప్రజాశక్తి-కంకిపాడు : రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్య ప్రసాద్‌కు దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి అధ్యక్షులు తుమ్మలపల్లి హరికష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దస్తావేజు లేఖరుల సమస్యల మంత్రికి వివరించి వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కరించడానికి కషి చేస్తానని మంత్రి తెలిపారు. తుమ్మలపల్లి హరికష్ణ తో పాటు టిడిపి నాయకులు తుమ్మల చంద్రశేఖర్(బుడ్డి), కొప్పరాజు సురేష్ పాల్గొన్నారు

యురాలజీ వైద్యసేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ప్రజలకు మునుపెన్నడూ లేని విధంగా యూరాలజీ వైద్య సేవలను డాక్టర్ యలవర్తి పవన్ గణేష్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పద్మశ్రీ డాక్టర్ గోపాలకష్ణ గోకలే అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులో యూరాలజిస్ట్ జనరల్ సర్జన్ డాక్టర్ యలవర్తి పవన్‌గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ హాస్పిటల్‌ను పద్మశ్రీ డాక్టర్ గోకలే గోపాలకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు పవన్‌గణేష్ లాంటి యువ వైద్యుడు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకటరావు, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జీ, వైద్యులు పాల్గొన్నారు

అతిసార నియంత్రణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో డయేరియా నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు కలుషితం అయ్యి డయేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా వైద్య, పంచాయితీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విద్య, తాగునీటి సరఫరా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాడైన పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలని, తరచుగా మంచినీటి చెరువులు, ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయేరియా వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి విస్తత అవగాహన పరచాలని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తరచుగా నీటి నాణ్యతను తనిఖీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు జింక్ మాత్రల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి గీతాబాయి, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, డిఎంహెచ్ఒ

సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : ముఠా కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ ఎస్ వెంకటసుబ్బయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ కార్యాలయంలో జిల్లా హమాలీల మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముఠా కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌లతో పాటు భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన విధంగా సంక్షే బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మచిలీపట్నంలో నిర్మిస్తున్న పోర్టులో ముఠా కార్మికులకు పని కల్పించాలన్నారు. గుడివాడ జూలై నెలలో 27,28వ తేదిలలో జరిగే ఏఐటియుసి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి ప్రసాద్, నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, సహాయ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-గన్నవరం : నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండలం వీరవల్లి మెయిన్ సెంటర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల పరిధిలోని ప్రాంతాల్లో మండల విద్యాశాఖ అధికారి సురేష్ కుమార్ పర్యటించారు. ఇంటింటి వెళ్లి బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులు అవగాహన కల్పించారు.. బడి మానేసిన ముగ్గురు పిల్లలు పాఠశాలల్లో తిరిగి అడ్మిషన్లు కల్పించారు.. అనంతరం ఎంపీపీ స్కూల్ లో నూతనంగా చేరిన విద్యార్థుల చేత మొక్కులు నాటించి సంరక్షణ బాధ్యత వారికే అప్పగించారు. ఉపాధ్యాయులు ఉషారాణి , సుహాసిని, భవిత సెంటర్ ఉపాధ్యాయులు సుశీల, నాగమణి, టీచర్లు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు

ఆన్‌లైన్, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులందరూ బ్యాంకు డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవాలనీ, అదేవిధంగా ఆన్ లైన్ మోసాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని కృష్ణా జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి. సురేంద్ర జయవర్ధన్ అన్నారు. శుక్రవారం స్థానిక వి.కే.ఆర్ కళాశాల నందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌కు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. బ్యాంకింగ్ సేవలు ఏ విధంగా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డిప్యూటీ సూపరింటె ండెంట్ ఆఫ్ పోలీస్ నాదెళ్ల బాల మురళి కష్ణ మాట్లాడుతూ ప్రైవేటు లోన్ యాప్ ల ద్వారా అప్పులు తీసుకోవద్దని, ప్రైవేటు యాప్ లకు దూరం గా ఉండాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు మేనేజర్ వి అశోక్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపు వ్యవస్థ గురించి నగదు రహిత లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గన్నవరం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జె.దాస్ మట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలు కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతాదారులకు అనేక ప్రయోజనాలు బ్యాంకుల ద్వారా కలుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, కెనరా బ్యాంకు మేనేజర్ బి. ఈ.రెడ్డి,బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ యం. ఫణి కుమార్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రాధాక్రిష్ణ, ఏపీఎం మాధవి పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు కే. శ్రీనివాసరావు, ట్రైనర్స్ గా పొదిలి అశోక్ కుమార్, డోలా రాంబాబు వ్యవహరించారు.



మాట్లాడుతున్న సురేంద్ర

ప్రేమ పేరుతో మోసం చేశాడని ఫిర్యాదు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం భోగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోర్ల రామకృష్ణ తనను ప్రేమపేరుతో నమ్మించి మోసం చేశాడని చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామానికి చెందిన దళిత మహిళ మచిలీపట్నం దిశ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. ప్రేమ పేరుతో మోసం చేయగా పెద్దల సమక్షంలో న్యాయం చేయమని కోరగా రామకృష్ణ అక్క బావలు పెళ్లి చేస్తామని నమ్మించి గర్భం తీయించారని తెలిపారు. అనంతరం నాకు ఎలాంటి సంబంధం లేదు అనటంతో పెద్దలతో కలసి చల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో చల్లపల్లి సీబిఎం చర్చిలో పోలీసు వారి సమక్షంలో వివాహం జరిపించారన్నారు. మళ్లీ గర్భవతిని చేసి పట్టించుకోవడంలేదని మచిలీపట్నం దిశా పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది.

మృతుని కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని వి.కొత్త పాలెం గ్రామానికి చెందిన రేపల్లె భూపాల్ ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మతి చెందడంతో విషయం తెలుసుకున్న కోడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు స్థానిక నేతలతో కలిసి శుక్రవారం మతుని గహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో రేపల్లె ప్రతాప్, గోగినేని సోమశేఖర రావు, యలవర్తి వెంకటేశ్వరరావు, పురమా అమ్మయ్య, కాగితాల జనార్ధన్, కాట్రగడ్డ రాముడు, ఎలవర్తి నాయుడు, బాదర్ల వీర కష్ణ, రేపల్లె శ్రీను ,కర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఏరువాక ప్రారంభిస్తున్న దృశ్యం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏరువాక పూర్ణిమ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లో రైతులతో కలసి ఎడ్లతో నాగలి కట్టి దుక్కి దున్నడంతో పాటు వరి విత్తనాలు చల్లి వ్యవసాయ పనులను ఏడీఏ శ్యామల, మండల వ్యవసాయశాఖ అధికారి కె.మురళీ కష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు రైతులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏడీఏ శ్యామల మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏరువాక పూర్ణిమ రోజున రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేశ ప్రగతిలో రైతులదే కీలక పాత్ర అన్నారు. మొవ్వ సబ్ డివిజన్ పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాల్లో 44 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 2024 సంవత్సర ఖరీఫ్ సీజన్కు సంబందించి 23,834 హెక్టార్లలో పంటలు సాగు చేస్తారని అంచనాలు వేసినట్లు చెప్పారు. ఇప్పటికే వరి విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని, రైతులకు కావాల్సిన ఎరువులు కూడా అందుబాటులో ఉంచడానికి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బండి పరాత్పరరావు, సూరపనేని ప్రసాద్, ఆదర్శరైతు ఉప్పల ప్రసాద రావు, యార్ల శ్రీకాంత్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.


పవన్, వెనిగండ్లకు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : పిఠాపురం శాసన సభ్యులుగా పవన్ కళ్యాణ్, గుడివాడ శాసనసభ్యులుగా వెనిగండ్ల రాములు ప్రమాణ స్వీకారం సందర్భంగా జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏజికె సెంటర్‌లోని రంగా విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి పంపిణి చేశారు. టిడిపి నాయకులు డా॥ గోర్జి సత్యనారాయణ, ముళ్ళపూడి రమేష్, నిమ్మగడ్డ సత్యసాయి, గోవాడ శివ, అల్లాడి శ్రీనివాసరావు. జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయిన రాజేష్ పాల్గొన్నారు.


పూడిక తీస్తున్న దృశ్యం

డ్రైన్ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లో డ్రైన్‌ల పూడికతీత పనులను స్థానిక కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీరావు శుక్రవారం ప్రారంభించారు. సుమారు రూ.4,70లక్షల వ్యయంతో సుబ్బరామయ్య వీధి, డ్రైన్ వీధుల్లో పూడికతీత పనులను శుక్రవారం ఉదయం 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు పరిశీలించారు. ప్రతి వర్షాకాలానికి ముందు అన్ని ఔట్ ఫాల్ డ్రైన్లు పూడిక తీస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా వ్యర్థాలను, చెత్తను కాలువల్లో వేయకుండా మురుగునీటి పారుదల సాఫీగా సాగ డానికి సహకరించి, పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.


శ్రీరామ్‌కు వినతిపత్రం ఇస్తున్న డీలర్లు

ఎంఎల్‌ఎను కలిసిన రేషన్ డీలర్లు

ప్రజాశక్తి - వత్సవాయి : తమ ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్యను నియోజకవర్గంలోని రేషన్ డీలర్లు కలిసి విన్నవించుకున్నారు. రేషన్ పంపిణీ వ్యవస్థను, డీలర్ల చేతులు మీదుగా, (రేషన్ షాపుల ద్వారా) పంపిణీ చేసేలా వినతిపత్రం ద్వారా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు అందించారు. సదరు ఈ విషయమై తాతయ్య డీలర్లకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, సివిల్ సప్లై మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నిపాక ప్రకాశరావు పాపినేని శ్రీనివాసరావు తాటి రామారావు బొడ్డు కొండయ్య బంధం నాగేశ్వరావు అరిగెల శ్రీనివాసరావు వడ్డీ కాసులు, నియోజక వర్గంలోని మూడు మండలాలు, టౌన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.



అధ్యయన పత్రాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వక్తలు

ఆర్థిక అభ్యున్నతికి అండగా స్టార్టప్స్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతదేశంలో స్టార్టప్స్ దేశ ఆర్థికాభ్యున్నతికి అండగా నిలుస్తున్నాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సదరన్ రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆచార్య బి.సుధాకరరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఇండియన్ స్టార్టప్స్ సమస్యలు, సవాళ్లు, అవకాశాలు' అంశంపై అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు ప్రారంభోత్సవ సభకు ఆచార్య బి.సుధాకరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మలేషియాకు చెందిన ఏసియన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆచార్యులు ఆచార్య షరన్‌కుమర్‌షెట్టి కీలకపోన్యాసం చేస్తూ యువత తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. ప్రతి ఆలోచన గొప్ప సంస్థగా ఎదుగుతుందన్నారు. ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం (తిరుచురాపల్లి) హుమానిటీస్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ సీనియర్ డీన్ డాక్టర్ ఆర్.కిట్టప్ప వైద్యనాథన్, కృష్ణా విశ్వవిద్యాలయం మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆచార్యులు డాక్టర్ సిహెచ్.జయశంకర ప్రసాద్, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనికుంట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ యువత అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి విజయాలను సొంతం చేసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సదస్సుకు సమర్పించిన అధ్యయన పత్రాల సావనీర్‌ను ఆచార్య సుధాకరరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి హరగోపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్.రమేష్, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, సదస్సు కన్వీనర్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నగరంలో 'బిగ్ గయ్స్ వింగ్స్' రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో మొట్ట మొదటి బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్‌ను ఆ సంస్థ సీఈఓ బిరాజ రౌత్ లాంఛనంగా ప్రారంభించారు. చికెన్ ప్రియులకు చవులూరించే రుచికరమైన ఫ్రైడ్ చికెన్ తమ వద్ద లభిస్తుందని ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురునానక్ కాలనీలో నూతనంగా బిగ్ గయ్స్ వింగ్స్ అండ్ మోర్ రెస్టారెంట్ నూతనంగా ఏర్పాటు చేశారు. నవీన్ బాబు గోరంట్ల, బండ్ల నిరంజన్ బాబు, విన్నకోట రాజ్ కుమార్ ఈ ముగ్గురు సంయుక్తంగా కలిసి ఈ రెస్టారెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. బిగ్ గయ్స్ సంస్థ సీఈవో బిరాజ రౌత్ లాంఛనంగా ప్రారంభించి డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా విజయవాడలో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం బిగ్ గయ్స్ డైరెక్టర్లు నవీన్ బాబు గోరంట్ల, బండ్ల నిరంజన్ బాబు, విన్నకోట రాజ్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ నగరవాసులకు చవులూరించే రుచికరమైన చికెన్ ఫ్రైడ్


రెస్టారెంట్‌ను పరిచయం చేస్తున్న యాజమాన్యం, సిబ్బంది

వంటకాలను తమ రెస్టారెంట్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. చికెన్ అంటే ఇష్టం లేనివారు ఉండరని ముఖ్యంగా యువత కోసం ఫ్రైడ్ చికెన్, రామన్ ఫ్రైడ్ చికెన్, చికెన్ వింగ్స్ గ్రిల్ చికెన్ వర్కర్స్ తమ వద్ద లభిస్తాయని వారు వివరించారు. తమ వద్ద నాలుగు లెవెల్స్‌లో ఫ్రైడ్ చికెన్ అందుబాటులో ఉంటుందని పేరి పేరి, గన్ పౌడర్, కించి, చిల్లి తడ్క చికెన్ ఐటమ్స్ ఒక్కసారి ఆరగిస్తే మరచిపోలేని అనుభూతిని పొందుతారని పేర్కొన్నారు. విజయవాడ నగర ప్రజలు తమ రెస్టారెంట్స్ కు విచ్చేసి చికెన్ ఐటమ్స్ టేస్టు చేసి తమను ఆదరించాలని వారు కోరారు.

ఎంఎల్‌ఎ శ్రీరామ్‌ను కలిసిన విద్యాసాగర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్న ఎపి ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్‌కు పలువురు ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. నెల రోజుల పాటు వ్యక్తిగత పర్యటనలో భాగంగా అమెరికాలో పర్యటించి శుక్రవారం జిల్లాకు చేరుకున్న ఎపి ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్‌కు పలువురు ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు జగ్గయ్యపేట వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసి స్థానిక శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటంలో ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఎన్‌జిఒ నేత విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో ముఖ్యమంత్రి అడుగులో అడుగులు కలిపేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఐ.ఇక్బాల్, జిల్లా, విజయవాడ


శ్రీరాంను కలిసిన విద్యాసాగర్, ఎన్‌జిఒ నేతలు

సంఘం నేతలు రమేష్, ప్రసాద్, సతీష్, రామకృష్ణ, శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, స్థానిక సంఘం నేతలు వెంకట్రావు, బాబురావు, బాలాజీ, కుప్పాల శ్రీను, విజయవర్ధన్, కృష్ణయ్య, రమేష్‌తో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** విజయవాడలోని గాంధీనగర్‌లో ఎన్‌జిఒ హోమ్ వద్ద విద్యాసాగర్‌ను ఎన్‌జిఒ నేతలు కలిశారు. ఎన్నికల సమయంలో సంఘం నేతలు చేసిన సేవలను విద్యాసాగర్ అడిగి తెలుసుకున్నారు.

త్రయోదశ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 1008 మంది స్త్రీలతో పవిత్ర కృష్ణానది నుండి 1008 కలశాలతో కష్ణ జలాలు తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం దేవస్థానం ఆస్థాన మండపంలో స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొనగా మేయర్‌కి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు


స్వామివారిని దర్శించుకుంటున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

(న్యాయవాది), ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, తమ్మిన సూర్యకుమారి పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర పోలీస్ శాఖ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.హెచ్. ద్వారకాతిరుమలరావు దంపతుల శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. డిజిపికి ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.


డిజిపికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఒ రామారావు


కేంద్ర మంత్రికి అమ్మవారి చిత్రపటం అందజేస్తూ...

దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి

శీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మను కేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఆలయ ఈవో కె ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శనం కల్పించి, ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామానికి చెందిన జన సైనికుడు చింతల రమేష్ ఎన్నికల సమయంలో అనారోగ్యానికి గురై మృతిచెందాడు. అదే సమయంలో వారి కుటుంబానికి జనసేన తర పున ఉపాధి కల్పిస్తామని పోలిశెట్టి తేజ హామీ ఇచ్చారు. శు క్రవారం చింతల రమేష్ భార్య చింతల ఉమాకు కుట్టు మిషన్ మూలపాడు జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో అందించారు.

చండీహోమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి దేవాల యంలో శుక్రవారం చండీ హోమం నిర్వహిం చారు. దర్శనార్థం విశేషంగా విచ్చేసిన యాత్రికుల, వేసవి దృష్ట్యా యాత్రి కులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి అభిషేకం, ఇతర సేవల్లో విశేషంగా పాల్గొన్నారు. యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారు. శుక్ర, శని, ఆదివారాల్లో యాత్రికుల రద్దీ దృష్ట్యా కార్యాలయ సిబ్బందికి ఇఒ ప్రత్యేక విధులు కేటాయించారు.

కెఎఫ్‌సి క్రిస్పీ డేస్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెఎఫ్‌సి లిమిటెడ్ ఆధ్వర్యంలో క్రిస్పీ డేస్ పేరుతో పసందైన వంటకాలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.రామారావు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని కెఎఫ్‌సి రెస్టారెంట్‌లో నూతన వంటకాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెఎఫ్‌సి రెస్టారెంట్‌లో ఈ నెల 30వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లతో వంటకాలను అందిస్తున్నామని తెలిపారు. రూ.299లకు ఐకానిక్ హాట్ అండ్ క్రిస్పీ లెగ్ పీస్‌లు, హాట్ వింగ్స్ వంటి అత్యుత్తమ, ఫింగర్ లికిన్ కెఎఫ్‌సి ఫేవరేట్ చికెన్ ముక్కలను అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు వారు కోరుకున్న ప్రాంతానికి ఉచిత డెలివరీ సౌకర్యం కూడా అందించనున్నట్లు తెలిపారు.

గోల్డ్‌మెడల్ ఓపస్ ప్రైమ్ బిఎల్ డిసి ఫ్యాన్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ కంపెనీల్లో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ ఓపస్ ప్రైమ్ బిఎల్ డిసి ఫ్యాన్‌ను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇంఛార్జి ఎం.ఎస్.కె.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సరికొత్త సూపర్ డెకరేటివ్ సీలింగ్ ఫ్యాన్ ఆధునిక అలంకరణను సమున్నతం చేయటం మాత్రమే కాకుండా దాని 28 వాట్ బిఎల్ డిసి రాగి మోటర్‌తో సమర్థ వంతమైన పనితీరును అందిస్తుందన్నారు. ఓపస్ ప్రైమ్ బిఎల్ డిసి ఫ్యాన్‌లోని బిఎల్ డిసి సాంకేతికత సంప్రదాయ ఫ్యాన్ల కంటే 40 శాతం అధిక సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. సొగసైన మోటర్ డిజైన్, తక్కువ వోల్టేజీల వద్ద కూడా వాంఛనీయ గాలి ప్రవాహాన్ని నిర్ధారిస్తుందని తెలిపారు. యాంటీ డస్ట్ ఫీచర్ దుమ్ము చేరడాన్ని నిరోధించడం ద్వారా నిర్వహణ భారం తగ్గిస్తుందని, ఇది స్వచ్ఛమైన గాలి నాణ్యతకు దోహదపడుతుందన్నారు. ఫ్యాన్‌ను మరింతగా వినియోగదారులకు అనుకూ లంగా, దీర్ఘకాలం పనిచేసేలా చేస్తుంది. అన్నారు. అదనంగా, ఇది వేగ స్థాయి లను సూచించే ఆరు ఎల్‌ఇడి లైట్లను కలిగి ఉంటుందని, ఎక్కడి నుండైనా అను కూలమైన రీతిలో పనిచేసేలా చేయటం కోసం రిమోట్ కంట్రోల్‌తో వస్తుందని అన్నారు.

టాస్క్ ఫోర్స్ దాడులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కృష్ణానది మూలపాడు నదీ పరివాహ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూలపాడు గ్రామానికి చెందిన నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుబజార్లలో టమోటాల విక్రయానికి చర్యలు

- కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రైతు బజార్ల ద్వారా టమాటాలు విక్రయించడానికి జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ నిర్ణయించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రైతు బజార్లలో కూరగాయలు, ఇతర నిత్యావసరాల ధరలు కమిటీ సమీక్షించింది.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల వల్ల టమాటాల దిగుబడి గణనీయంగా తగ్గిందని, ఏటా ఇదే పరిస్థితి నెలకొంటున్నదని అన్నారు. చిత్తూరు జిల్లాలోనే టమాటా కిలో రు.60 నుంచి 88 రూపాయల వరకు ఉందన్నారు. అంతర్జాలం ద్వారా ఏ ఏ ప్రాంతాల్లో టమాటా ధరలు తక్కువగా ఉన్నాయో తెలుసుకుని అక్కడ కొనుగోలు చేసి లాభాపేక్ష లేకుండా, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వమే నేరుగా రైతు బజార్లలో విక్రయించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. అధిక నిల్వలను నియంత్రించుటకు జిల్లాలోని నిత్యవసరాల టోకు వ్యాపారస్తులందరూ తమ స్టాకు వివరాలు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా భారత ప్రభుత్వం వెబ్ పోర్టల్ నందు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, జిల్లా ఉద్యాన శాఖాధికారి జే జ్యోతి, మార్కెటింగ్ డిడి నిత్యానందం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .



సమావేశంలో మాట్లాడుతున్న జెసి గీతాంజలిశర్మ



పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న బండి రామకృష్ణ, తదితరులు

పెన్నులు, పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం ఉల్లిపాలెం ఎంపిపి ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎన్ఆర్ఐ వర్రే శివ సహకారంతో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ శుక్రవారం పుస్తకాలు, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను తమ సొంత పిల్లలు గా భావించి వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని తెలిపారు. అక్షరజ్ఞానంతోపాటు లోకజ్ఞానం సమాజం పట్ల అవగాహన చిన్ననాటి నుండే వారికి అవగాహన కల్పిస్తూ దేశభక్తుల జీవితాల గూర్చి పిల్లలకు వివరించాలని అన్నారు. ఉపాధ్యాయులు స్కూలుకు అవసరమైన రేకుల షెడ్డు నిర్మాణం గురించి తెలియపరచగా స్పందించిన బండి రామకష్ణ ప్రభుత్వ నిధులతో షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఛాయాదేవి,జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు,పినిశెట్టి వేణు,తోట రాజేష్,చంద్రం,యశ్వంత్ స్కూల్ ఉపాధ్యాయులు వర్రే శివ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ 2 జి గోపాలరావు కోరారు. మండలంలోని విన్నకోట శివారు జేమ్స్ పేట ఎంపీపీ స్కూలును శుక్రవారం అకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. పాఠశాల వాతావరణం చాలా బాగుందని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నట్లు గుర్తించారు. రథోనో ఉపాధ్యాయులు పిప్రసాదరావు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం



రేషన్ బియ్యం రీ-సైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-చల్లపల్లి : రేషన్ బియ్యం రీ-సైకిలింగ్ జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి పార్వతి హెచ్చరించారు. శుక్రవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ సరఫరాపై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల నిరంతర నిఘా వేస్తామన్నారు. డోర్ డెలివరీ ఆటోలో ఉన్న సరుకు, ఈపోస్ యంత్రంలో ఉన్న సరుకు లెక్కలు సమానంగా ఉండాలని, ఏమాత్రం తేడా వచ్చినా తక్షణ చర్యలు ఖాయమన్నారు. రేషన్ డీలర్లపై, ఎండీయూ ఆపరేటర్లపై ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందిస్తామన్నారు. కార్డుదారుల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ బీ.సుమతి, పీడీఎస్ డీటీ వెంకటేశ్వరరావు, ఇంచార్జి ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతే 'సెయింట్ జాన్స్' లక్ష్యం

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థుల్లో నిబిడీకతమైన సజనాత్మకత శక్తులను వెలికితీయటంతో ద్వారా వారిలో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించేలా నిరంతరం కషిచేస్తున్న విద్యాసంస్థల్లో గన్నవరం 'విఎన్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల' ఒకటని చెప్పొచ్చు. డిజిటల్ క్లాసులూ, సైన్స్ ల్యాబులూ, ..గ్రంథాల యాలూ... క్రీడామైదానాలు... విజ్ఞాన విహార యాత్రలు చేయిస్తూ.. సాహిత్య, శాస్త్రీయ సంగీత, నత్య, వాయిద్యాలందు శిక్షణతో పాటు.. కంప్యూటర్ విద్యను బోధిస్తుండటం ఇక్కడ ప్రత్యేక విద్యార్థుల్లో సంపూర్ణమూర్తిమత్వాభివద్ధిని పెంపొందిస్తూ సమాజానికి మంచి పౌరులను అందించే కార్యశాలగా గన్నవరం విఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల సాగుతోందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. మారుతున్న సమాజంలో ఆధునాతన డిజిటల్ టెక్నాలజీని సైతం అందిపుచ్చుకునేలా ఇక్కడి విద్యార్థులకు బోధన జరుగుతోందని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొంటున్నారు. సెయింట్ జాన్స్ బాలుర హొమ్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్పిస్తుందనీ, ఈ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు అందుబాటులో ఉంటాయని పేర్కొంటున్నారు. 19696 ప్రారంభించబడి నాటి నుండి నేటి వరకు పాఠ్య, పాఠ్యేతరాంశాలతోపాటు సృజనాత్మక, పరిశీలనాత్మక, క్రీడా పద్ధతుల్లో బోధన జరుగుతోంది. 3500 పైగా విద్యార్థులుండే ఈ పాఠశాలలో ఎన్ఇపి నియమ నిబంధనలను అనుసరించి నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన ఉన్నత విద్యా బోధనతో పాటు క్రీడా, సాహిత్య, సామాజిక విషయాలను విద్యార్థులకు అందిస్తోంది. ఉపాధ్యాయులు అదనపు సమయాన్ని కేటాయిస్తూ విద్యార్థులను పోటీ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పోటీ పరీక్షల వల్ల కలిగే విజ్ఞానం. ప్రయోజనాలే కాకుండా ప్రస్తుతం సామాజిక బాధ్యత, మహిళా విద్య, కోవిడ్ వంటి సామాజిక అంశాల పట్ల చక్కటి అవగాహన కల్పిస్తున్నారు ప్రస్తుత పాఠశాల ప్రిన్సిపాల్ రెవ, బ్రదర్. సంతోష్ కుమార్. రెవ, బ్రదర్, జూలియన్ సారధ్యంలో పూరిపాకలో స్థాపించబడి 'ఇంతింతై వటుడింతై' అన్న చందాన నేడు అత్యాధునిక పక్కా భవనాలతో 30 ఎకరాల క్రీడామైదానాలతో, పచ్చని ప్రకతి రమణీయకతను అందిపుచ్చుకుంది. అన్ని రకాల ఆధునిక హంగులను సమకూర్చుకుని ఎలాంటి పోటీ ప్రపంచంలోనైనా మేము ఎందులోను వెనకడుగు వేయబోమంటూ దశ్య, శ్రవణ మాధ్యమాలు తరగతి గదిలోకి తీసుకొచ్చి ప్రతి విద్యార్థి ఆన్లైన్ పోటీ పరీక్షలు ఎదుర్కొనే విధంగా తర్ఫీదునిస్తూ, ఆంగ్లభాషాభివద్ధితో పాటు భావాత్మక నైపుణ్యాలను మరింత పటిష్టపరుస్తూ సాహిత్య, సాంస్కతిక, సామాజికాంశాలతో పాటు సేవా దక్పథాన్ని అలవరుస్తోంది.

గన్నవరంలోని విఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. పదో తరగతి విద్యార్థిని జి. రెబేక 486/500 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో, ఆముదాల భార్గవ్ 486 మార్కులతో ద్వితీయ, కె. స్టీఫెన్ పాల్ గణితంలో 100/100 మార్కులు సాధించాడన్నారు. ప్లస్ టు విద్యార్థులు 480/500 మార్కులతో ఎస్. హీరారేష్మి మొదటి స్థానం, 470/500 వి.హదయాక్షిత రెండోస్థానంలో నిలిచారని చెప్పారు. గేయం రుగ్వేద సాయి శ్రీనివాసరెడ్డి 466 మార్కులతో తతీయ, పామర్తి సునంద 462 మార్కులతో నాలుగోస్థానంలో, చిన్నం అశోక్ చక్రవర్తి 461 మార్కులతో ఐదో స్థానంలో నిలిచారన్నారు. 450 నుంచి 480 మార్కులు ఐదుగురికి, 400 నుంచి 449 మార్కులు 16 మందికి, 350 నుంచి 399 మార్కులు 23 మందికి, 300 నుంచి 349 మార్కులు తొమ్మిదిమందికి వచ్చాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రెవ. బ్రదర్ జిమ్మీ కురియోకోస్, రెవ. బ్రదర్. బి. జోసఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.





వికలాంగుల సంక్షేమానికి

స్పందన మానసిక వికాస కేంద్రం కృషి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వికలాంగుల కోసం 'స్పందన మానసిక వికాస కేంద్రాన్ని' ఏర్పాటు చేసిన ఉచితంగా విద్యా,వైద్య రవాణా భోజన సౌకర్యాలు వంటి సదుపాయాలు కల్పించడమే కాకుండా ఒకేషనల్ ట్రైనింగ్లో భాగంగా బొకేస్, గాజులు, దండలు తయారీ, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నారు. ఎంతోమంది వికలాంగులకు 10, ఇంటర్మీడియట్, ఉన్నత చదువులకు ప్రోత్సాహం అందిస్తున్నారు. అంతేకాకుండా పేదలకు, వద్ధులకు, వితంతువులకు, విద్యార్థులకు అండగా నిలవడం నిలుస్తున్నారు. ఆపద సమయంలో రక్తం అవసరమైన సమయంలో బ్లడ్ ఏర్పాటు చేస్తున్నారు. మన దేశంలో మానసిక దివ్యాంగులకు బోధన చేసే ఉపాధ్యాయులు కొరత ఉందని గమనించి గన్నవరం ప్రాంతంలో హెల్పింగ్ హ్యాండ్స్ డీ.ఈ.డీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్ కాలేజిని ఏర్పాటు చెసి విద్యార్థులకు సేవతో కూడిన ఉపాధి కల్పిస్తోంది. కరోనా క్లిష్టమైన సమయంలో సామాజిక బాధ్యతతో వికలాంగులకు, వద్ధులకు, యాచకులకు, పారిశుధ్య కార్మికులకు,పేదలకు, వితంతువులకు, వలస కూలీలకు 65 రోజులు పాటుగా 20,000 మందికి భోజనాలు, మందులు,నిత్యావసర వస్తువులు అందించారు. నిరంతరం వికలాంగుల అభివద్ధి సంక్షేమానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుంది. ఈ సందర్భంగా కోవిడ్ సమయంలో సామాజిక బాధ్యతతో ఈ సమాజానికి చేసిన కషికి కష్ణా జిల్లా కోవిడ్ - 19 మెంబర్ నియమించడమే కాకుండా దివ్యాంగుల అభ్యున్నతికి నిరంతర కృషికి కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబరుగా సంకాబత్తుల వెంకట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఈ సమాజానికి చేసిన సేవలకు గాను ఎన్నో అవార్డులు రావడంమే కాకుండా ఎంతోమంది ప్రజలు ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రశంసలు అందుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ మరిన్ని సేవలు విస్తరించడానికి కార్పొరేట్ సంస్థలు,దాతలు ముందుకు వస్తే ఎన్నో అద్భుతాలు చేస్తామని సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. ఈ సంస్థకి విరాళాలు, ఫండ్ ఇచ్చే దాతలకు, సంస్థలకు టాక్స్ మినహాయింపు ఉంటుందని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజత వెంకట్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9154947771 ఫొన్ నెంబర్ ను సంప్రదించగలరని చైర్మన్ సంకాబత్తుల వెంకట్ తెలిపారు.



సంకాబత్తుల వెంకట్



సంకాబత్తుల రజత



టి.జి.భరత్‌కు సన్మానం

ప్రజాశక్తి - వత్సవాయి : ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల వాణిజ్య ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్‌ను ఆర్యవైశ్య ప్రముఖ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ అధ్యక్షురాలు కొప్పు రావూరి రజిని, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు మహిళా సంఘం అధ్యక్షురాలు మేట మర్రి లక్ష్మి, స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు ఎర్ర పద్మ కొత్తమాసు రామారావు, ప్రధాన కార్యదర్శి గుర్రం కష్ణవేణి, ప్రాంతీయ కార్యదర్శి చిరునోముల రమేష్ తదితరులు తదితరులు పాల్గొని సత్కరించారు.

అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయితీ సెక్టార్ పరిధిలో ఎన్ఎస్పి కాలనీ, పోలిమేర డొంక, పాత తిరువూరు, సుందరయ్య కాలనీ, పిటి కొత్తూరు, యాదవ బజార్, వడ్డెర బజార్ అంగన్వాడీ కేంద్రాల్లో ఉమ్మడిగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సూపర్వైజర్ ఎం.రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీలో చిన్నారులకు పిపి వన్, ఎపి టు అందించి వారిని ప్రభుత్వ స్కూల్లో చేర్పించామని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని అంగన్వా డికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మహిళా సంక్షేమ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు జీనత్, వెంకటేశ్వరమ్మ, మార్తమ్మ, సీత, శ్రీలక్ష్మి, సిహెచ్ సత్యకుమారి, జయలలిత ఆయాలు పాల్గొన్నారు. మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి- తిరువూరు : ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు బాలల రక్షణ ప్రచారంలో భాగంగా బాలల హక్కుల పోస్టర్లను మండలంలోని మునకుళ్ళజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ శ్యామ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన పాధ్యాయులు బి.వి.భద్రం, ఐడియాస్ సంస్థ డైరెక్టర్ శౌరి బాలల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, లవ్ లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన సామాజక సేవ విద్యార్థులు హేమంత్ చరణ్, వివేక్, ప్రభురాజ్ కుమార్, లోహిత్, గాలిబ్ బాషా, బాలాజీ, ఐడియాస్ కోఆర్డినేటర్ బుడుపుల పండు వర ప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాగులు, పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని నరసింహారావుపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఎంపిటిసి, గ్రామ పెద్దలతో కలసి పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.రాధాకృష్ణ విద్యార్థులకు స్కూల్ కిట్స్, బ్యాగ్స్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి మొదటి నుంచే ఎంతో ఆసక్తిగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల పట్ల ఎంతో గౌరవంగా మెలగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం మోగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం కిట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు తంగిరాల రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వెలగా నరసింహారావు కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పంపి ప్రభుత్వం అఅందజేసే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

పలుచోట్ల యోగా డే ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించొచ్చని పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు వై.సుజనాచౌదరి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల క్రీడా విభాగం, ఎన్‌సిసి, జాతీయ సేవా పథకం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సుజనా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు యోగా వంటి సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని సైతం పెంపొందించుకోవచ్చన్నారు. ప్రముఖ యోగా గురువు, శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు డాక్టర్ వెంకటేశ్వరయోగి గురుజీ మాట్లాడుతూ మానవ వికాసానికి యోగ అద్భుత సాధనమన్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనికుంట్ల శ్రీనివాస్, సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ యోగా దినోత్సవం 170కు పైగా దేశాలు జరుపు కుంటున్నాయన్నారు. తొలుత కళాశాల డిప్లొమో ఇన్ యోగా విద్యార్థులు పలు విన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావు నిర్వహించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య, వైస్.ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పిఎల్.రమేష్ కె.రామకృష్ణ, ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు ఎన్‌సిసి ఆఫీసర్ కెపిటి విజయభాస్కర్ పాల్గొన్నారు.

శ్రీ విద్యాంజలిలో...

వన్‌టౌన్ : వించిపేట శ్రీ విద్యాంజలిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం జరిగింది. విద్యార్థుల చేత యోగా ప్రక్రియలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. యోగా శరీరం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందన్నారు. విద్యార్థుల చేత వజ్రాసనం, దండాసనం హలాసనం, మొదలైన యోగా ఆసనాలు చేయించారు. కాపాలబాతి, ప్రాణాయామం, విద్యార్థుల చేత హెచ్. ఎమ్‌కె.జ్యోత్స్న నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు యోగా డే సందర్భంగా వివిధ విన్యాసాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు పిఎస్ఎన్.రాజు యోగావల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించొచ్చని నిత్య జీవన విధానంలో యోగాన్ని ఒక భాగంగా క్రమం తప్పకుండా ఆచరించాలని విద్యార్థులకు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు సుకన్య యోగా అంటే బరువులు ఎత్తకుండా పరుగులు పెట్టకుండా చేసే చక్కటి వ్యాయామం అని విద్యార్థులకు వివరించారు. అనేక విన్యాసాలు విద్యార్థినులు ప్రదర్శించారు. **మైలవరం :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక లీలావతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. యోగాసనాల గురించి విద్యార్థులకు వివరించారు. **వత్సవాయి :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చిన్న మోదుగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.మల్లేష్ రావు అన్నారు. పాఠశాల ఆవరణంలో ఆవరణలో యోగడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శు క్రవారం అంతర్జా తీయ యోగా దినోత్సవం నిర్వహిం చారు. క్రాంతి హైస్కూల్‌లో 8, 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు ప్రఖ్యాత యోగా గురువు జనార్ధన్ ఆధ్వ ర్యంలో యోగ యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను వివరించారు. లాఫింగ్ తెరపీ గురించి వివరించారు. ఏపీఎస్ఈబి ఇంజినీర్స్ అసోసి యేషన్ ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్, డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో, యోగ శక్తి చికిత్స, భార తీయ సాంప్రదాయ ఆరోగ్య విధానంపై అవగాహన సదస్సు, చికిత్స కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్, ఓ అండ్ ఎం, టి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. హాజరైన ఉద్యోగులకు మోడీ స్టిక్‌ను బహుమతిగా అందజేశారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఏ సుజనా చౌదరి (వన్‌టౌన్)



శ్రీ విద్యాంజలి స్కూల్లో (వన్‌టౌన్)



తిరువూరులో...

బిసి హాస్టల్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలోని ఎలక్ట్రిక్ సిటీ కాలనీలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మంత్రి మాట్లాడి హాస్టల్ నిర్వహణ పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, అక్కడి మౌలిక సదుపాయాల ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను, భోజనశాల, వంట గదులను మంత్రి పరిశీలించారు. హాస్టల్ పరిసరాల్లో అపరిశుభ్రతపై దృష్టి పెట్టాలని మంత్రి నిర్వహకులను ఆదేశించారు. భోజనశాల, వంట గదులను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని మంత్రి కోరారు.విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. ఆహార పదార్థాల నాణ్యతపై మంత్రి అరా తీశారు. విద్యార్థుల నిద్రించే రూములు, ఉపయోగించే టాయిలెట్స్ రూమ్స్ పరిశుభ్రంగా లేకపోవడంతో మంత్రి వార్డెన్‌ను మందలించారు. ఆహార నాణ్యత, పరిమాణంపై విద్యార్థులను నేరుగా ఆడిగి తెలుసుకొని విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేకపోవడంతో వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని మంత్రి మందలించారు. అనంతరం మంత్రి మట్లాడుతూ..విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్న స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు స్వీట్స్ మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. మీకు ఏ సమస్య ఉన్న నేరుగా నాకు ఫోన్ చేయొచ్చు అని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సాధికార కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వంటలను పరిశీలిస్తున్న మంత్రి సవితమ్మ



తిరుపతమ్మను దర్శించుకుంటున్న దాత కుటుంబం

విరాళం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం గో సంరక్షణకు శుక్రవారం తిరుపతమ్మ దేవాలయం మాజీ చైర్మన్ ఇంజ చెన్నకేశవరావు 10,116 రూపాయలు విరాళాన్ని ఆలయ ఎఇఒ తిరుమలేశ్వరావుకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులకు నగదు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రయ స్వయం సేవక్ జగ్గయ్యపేట కార్యనిర్వాహకులు నీలిశెట్టి సత్యనారాయణ పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన 9 మంది విద్యార్థినులకు నగదు బహుమతులు, ఐరన్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భారతదేశం సంస్కృతి, సంప్రదాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి డి.రవీందర్, ప్రధానో పాధ్యాయురాలు ఎ.లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నగదు బహూకరిస్తున్న దృశ్యం

కనీస వేతనమివ్వాలని సిఐటియు ఆందోళన

ప్రజాశక్తి - మైలవరం : పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.12 వేలు వేతనం అమలు చేయాలని, పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. మైలవరం గ్రామపంచాయతీలో రెండు నెలలుగా కార్మికులు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా జీతాల గురించి సరైన సమాధానం లేకపోవడంతో శుక్రవారం స్థానిక పంచాయతీ కార్మికులతో కలిసి పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు, సుధాకర్లు మాట్లాడుతూ కార్మికులతో జరిగిన ఒప్పందం మేరకు రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని ఇతర వర్కర్లకు రూ.15 వేలు అమలు చేయాలని లేనిపక్షంలో సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్మికుల వేతనాల విషయంలో రాజకీయ నాయకుల జోక్యాలు తగవని, పాత టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టెండర్లను రద్దు చేయకుండా కొంతమంది బెదిరింపులకు దిగటం సరైన పద్ధతి కాదని హితవుపలికారు. వారం రోజులుగా టెండర్లను రద్దు చేయాలని అధికారులతో మాట్లాడుతున్న పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరమ్మ, అంబటి శివ, చంద్రరావు, మల్లేశ్వరి, ప్రశాంత్, రవి, భవాని తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

యోగాతో శారీరక, మానసిక దృఢత్వం

- పలుచోట్ల అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఉంగుటూరు మండలంలోని ఉషారామ కళాశాలలో


మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో...


గుడ్లవల్లేరు మండలంలో

ప్రజాశక్తి-గన్నవరం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గన్నవరం పట్టణంలో స్ఫూర్తి కుటుంబం, మానవత సేవా సంస్థ, వాకర్స్ అసోసియేషన్, మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గన్నవరం ప్రిన్సిపల్ సివిల్ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు యోగసాధకుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ జీవన విధానంలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు యోగా అనుసరిం చడం ద్వారా శారీరక మానసిక రుగ్మతల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. గొల్లనపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరావు, మానవతా స్వచ్ఛంద సంస్థ గన్నవరం నిర్వాహకులు మడుపల్లి బాలకష్ణ, వాకర్ అసోసియేషన్ గన్నవరం, గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు, యోగ సాధకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే గొల్లనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ అభ్యసనలో పలు అంశాలను విద్యార్థులు ప్రదర్శించి చూపారు. ఫిజికల్ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పలువురు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యోగాభ్యసన ప్రదర్శనను అభినందించారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : శారీరకంగా, మానసికంగా, ధృడనిశ్చయంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే యోగాభ్యాసం సులువైన మార్గం అని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్వి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన యోగాభ్యాస ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ యోగాభ్యాసం వల్ల మనిషి మానసిక ఒత్తిడి నివారణకు, ప్రశాంతత కోసం నిరంతరం పట్టుదల తో కొనసాగించవలసిన కార్యక్రమంగా అందరూ అలవరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శన చేశారు . ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి వి శ్రీహరి బాబు గ్రంధాలయాధికారి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : యోగాతో పరిపూర్ణ ఆరోగ్య వికాసాన్ని పొందటమే కాకుండా మేధోసంపత్తి పెరుగుతుందని యోగామిత్ర కె.డి.వి.ఎన్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సుమారు వెయ్యిమందికి పైగా యోగాపై అవగాహన, శిక్షణ అందించి, అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే గుడివాడలోని విశ్వశాంతిలో విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్లు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని యోగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎన్సిసి అధికారులు మునిరాజు, నాయుడు, రామకృష్ణ, ఎలిజబెత్, కల్పనలు పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేఖంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్వశాంతి డైరెక్టర్లు డాక్టర్ సూర్యశేఖర్, సుష్మా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణ అందివ్వడానికి డాక్టర్ ఎం. శ్రీనివాసులు అసిస్టెంట్ ప్రొఫెసర్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్ విభాగం, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల నుండి విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు మాట్లాడారు. ఎన్సిసి ప్రతినిధి వివల్. వినోద్ కుమార్ మరియు అధ్యాపకులు డా. ఎస్ కె. అమీనాబీ, డా. టి. ప్రశాంతి, డాక్టర్. బి మోహన్ గాంధీ, డాక్టర్ టి. బాలకష్ణ, ఎస్ కె. నాగూర్ మీరావలి, ఎస్ కి. రషీద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : యావత్ ప్రపంచం యోగా వైపు చూడటం భారతదేశం గర్వించదగ్గ విషయం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం చల్లపల్లిలోని ఎన్టీఆర్ గ్రామ పంచాయతీ పార్కులో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. సత్యసాయి ధ్యాన మండలి, లంకపల్లి సత్యసేవా యోగమండలి సంయుక్త ఆధ్వర్యంలో యోగా గురువు శ్రీనివాస్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి, బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకటగిరి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, రంగస్థల పౌరాణిక కళాకారుడు బోలెం రామారావు, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఉయ్యూరులో పలు కేంద్రాల్లో శుక్ర వారం యోగాభ్యాసం చేశారు. సాత్విక్ యోగా శిక్షణ కేంద్రంలో యోగా గురువు జి.క ష్ణ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఎంకెబాబు విద్యాసంస్థల్లో విద్యార్థు లు యోగాసనాలు వేశారు. ఏజి అండ్స్ ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో కళాశాల మైదానంలో యోగా గురువు సుబ్బారావు యోగా దినోత్సవం నిర్వహి వాంచారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సాంబశి వరావు, అధ్యక్షుడు సత్తార్, కార్య దర్శి పూర్ణచంద్రరావు, సభ్యులు పాల్గొని సుబ్బారావును సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో యోగాభ్యాసాలు గావించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, నేడు 170 పైగా దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష అధ్యక్షోపాన్యాసం చేశారు. బయోటెక్నాలజీ సహాయ ఆచార్యులు డా ఎల్. సుశీల యోగాసనాలు ప్రదర్శించారు. పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు సుందర కష్ణ పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక నోబుల్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఎన్ సి సి 87 కాయ్, ఆంధ్ర-16 బెటాలియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్సిసి కాడేట్లు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ జె ఎర్నెస్ట్ యోగాసనాలు చేయటం వలన కలిగే ఉపయోగాల గురించి కాడేట్లకు వివరించారు. ఎన్ సి సి కేర్ టెకర్ కె ఎస్ సందీప్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని పలు విద్యా సంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎస్వివల్ క్రాంతి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులు యోగాసనాలు వేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగ డే కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేఖా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెడికల్ ఆఫీసర్ ఎం ప్రియాంక పాల్గొని యోగా ప్రాధాన్యతను వివరించారు **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి భాస్కరరావు ఆధ్వర్యంలో యోగ గురువు వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంటుమిల్లి బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బందితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బంటుమిల్లి బార్ అసోసియేషన్ సభ్యులు, బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లాలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో క్రీడాకారులు, ప్రజల సౌకర్యార్థం కేలో ఇండియా ప్రాజెక్ట్ ద్వారా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అతి త్వరలో వాటిని కేంద్ర ప్రభుత్వానికి నివేదించునున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో శాప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, డి ఎస్ డిఓ కే.ఝాన్సీ లక్ష్మి, డీఈవో తాహిర సుల్తానా పాల్గొన్నారు.

బిఎస్ఎమ్ఎల్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఘంటసాల : బెస్ట్ సోషల్ సర్వీస్ మేనేజ్మెంట్ లైఫ్ ఫౌండేషన్ దివ్యాంగులకు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఘంటసాల ఎంపిడివో బి.మారుతి శేషమాంబ అన్నారు. ఘంటసాల మండలం, చిలకలపూడి గ్రామంలోని బెస్ట్ సోషల్ సర్వీస్ మేనేజ్మెంట్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75 మంది వికలాంగులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సు నిర్వహించారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన వికలాంగులకు ఎంపిడివో మారుతి శేషమాంబ చేతులు మీదగా సర్టిఫికెట్లను శుక్రవారం ప్రధానం చేశారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ దివ్యాంగులకు సమాజంలో ఓ గుర్తింపు తేవడంతో పాటు ఒకరి పై ఆధారపడకుండా నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి మార్గాలు కల్పించడం బీఎస్ఎమ్ఎల్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈఓపీర్డీ గుత్తికొండ కిషోర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, బెస్ట్ సోషల్ సర్వీస్ మేనేజ్మెంట్ లైఫ్ ఫౌండేషన్ ఛైర్మన్ పెనుమాక బాలు పాల్గొన్నారు.

'నీట్' ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : నీట్ పరీక్షపై జరుగుతున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ కష్ణ జిల్లా కార్యదర్శి సమరం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణ, చైతన్య జూనియర్ కాలేజీల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720/720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు వస్తున్నాయన్నారు. ఇదిలా వుంటే మొదటి సారి జూన్ 14 తేదీన ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఎన్నికల కౌంటింగ్ రోజున (జూన్ 4) పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు లేవనెత్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య కేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్య ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సలీమ్, గుడివాడ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమీర్ తదితర విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని గృహనిర్మాణాలు
- స్పందన అర్జీ గడువు ముగిసినా మీనమేషాలు లెక్కిస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి-మోపిదేవి : ఎస్టి సామాజిక వర్గానికి చెందిన 8 కుటుంబాలకు కనీసం రహదారిపైకి వచ్చేందుకు దారి లేకుండా ఇరువైపులా కొందరు ఆక్రమించుకుని పెడుతున్న ఇబ్బందులను తొలగించి వారికి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టరుకు అర్జీ పెట్టుకున్నప్పటికీ ఆయన ఇచ్చిన ఆదేశాలను తుంగలో తొక్కి కేవలం వారి ప్రాబల్యం కోసం రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తూ తున్నారు మోపిదేవి నుండి రావివారిపాలెం వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన లేఅవుట్ త్రీలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాల కంటే ఆదనంగా ఆక్రమించుకుని పక్క గృహాలు నిర్మించుకున్నారు. లేఔట్లో ఎస్టీల పేరుతో మంజూరైన గృహాలను సైతం కొందరు రెవెన్యూ అధికారుల ధనదాహంతో వేలాది రూపాయలు బహిరంగ వేలం ద్వారా చెల్లించి స్థలాన్ని ఆక్రమించు కున్నారు. టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో గడచిన కొద్ది నెలలుగా లేఔట్ 3 లో ఉన్న ఆక్రమణలను తొలగించి ఎస్టి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ధర్నాలు, రాస్తారోకోలు చేసి జిల్లా కలెక్టర్కు అర్జీలు సమర్పించారు. ప్రస్తుతం కలెక్టర్ ఇచ్చిన అర్జీ గడువు ముగియుగా పరిష్కరించాల్సిన మోపిదేవి రెవిన్యూ అధికారులు అర్జీ పరిష్కరించడంలో మాత్రం చొరవచంపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవిన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించకుండా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయడంపై గ్రామస్తులు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారు. గడచిన కొద్ది నెలల క్రితం పలువురు బహిరంగంగా డ్రైనేజీ, రహదారిని ఆక్రమించుకుని ఎస్టీ సామాజిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం అయినా ఎస్టీ సామాజిక వర్గంపై కనికరం చూపి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి వారికి న్యాయం చేస్తారా... అంటూ గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.


ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మించిన గృహాలు



తిరుపతమ్మను దర్శించుకుంటున్న రాంగోపాల్ కుటుంబం

తిరుపతమ్మను దర్శించుకున్న అధికారి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : దేశ రాజధాని ఢిల్లీ పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాంగోపాల్ నాయక్ కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుపతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనానంతరం, వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు స్థానిక ఎస్ఐ, ఎఎస్ఐ దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



స్వర ఝరి కార్యక్రమంలో పాల్గొన్న గాయకులు, తదితరులు

అమరావతిలో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ కౌతావారి కళా వేదికలో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని కామ్రేడ్ పోలవరపు సాంస్కృతిక సమితి శ్రీ కళాభారతి స్వరఝరి సాంస్కృతిక సేవా సమితి విజయవాడ, సోదర సంఘాల సహకారంతో రాష్ట్రస్థాయి ప్రారంభ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర ప్రభుత్వానికి మూడు ముఖ్యమైన విజ్ఞప్తులను, రాష్ట్ర ప్రచార బ్యానర్‌ను సంబంధిత కరపత్రాలను ప్రముఖులు ఆవిష్కరించారు. సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి చింతకాయల చిట్టిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ నవ్యాంధ్రలో అమర గాయకులు ఘంటసాల 25 అడుగుల విగ్రహాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని, నటరత్న ఎన్టీఆర్ పద్మశ్రీ ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలని, కృష్ణానది తీరాన హైదరాబాదులా ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసి తెలుగు ప్రసిద్ధ కవులు, కళాకారులకు చెందిన స్మారక విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా చేసి భావితరాలకు అందించాలని ఈ సమావేశం కొత్త ప్రభుత్వానికి ఈ మూడు విజ్ఞప్తులు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 కేంద్రాల్లో నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ ప్రాంతీయ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఘంటసాల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. అనంతరం గాయని, గాయకులు ఉందిలే మంచి కాలం ముందు ముందునా, పాడవోయి భారతీయుడా లాంటి సందేశాత్మక గీతాలు, యుగళ గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో గాయని గాయకులు వెంకటేశ్వర రెడ్డి ఒంగోలుకు చెందిన తాళ్లూరి శ్రీదేవి, ఎస్.కె.అంజిబాబు, మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

పేటిఎంతో శామ్‌సంగ్ భాగస్వామ్యం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతిపెద్ద ఎలక్ట్రానిక్ బ్రాండ్ శాంసంగ్ పేటిఎంతో భాగస్వామ్యం చేసుకుందని దీని ద్వారా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.రాజేష్ కుమార్ తెలిపారు. ఎం..జి. రోడ్డులోని షోరూమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంసంగ్ వాలెట్‌పై విమాన, బస్సు, సినిమా, ఈవెంట్‌ల టిక్కెట్ బుకింగ్‌లను అందిస్తున్నామని తెలిపారు. ప్రముఖచెల్లింపులు, ఆర్థిక సేవలను పంపిణీ చేయడంలో పేటిఎం బ్రాండ్ అత్యుత్తమంగా పనిచేస్తుందన్నారు. శాంసంగ్ వాలెట్ ద్వారా నేరుగా సౌకర్యవంతమైన, ఇంటిగ్రేటెడ్ బుకింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా వినియోగదారుల సౌకర్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. రానున్న కాలంలో పేటిఎం విస్తృత సేవలను అందిస్తుందని తెలిపారు.

చెరువు నీరు కలుషితమే అతిసారకు కారణం : కలెక్టర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహ్మద్‌పేట గ్రామంలో చెరువు నుండి నేరుగా మంచినీటి ట్యాంక్‌కు సరఫరా చేయడం వల్ల నీరు కలుషితమై అతిసార ప్రబలినట్లు తెలిసిందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జగ్గయ్యపేట ప్రాంతంలో అతిసార ప్రబలడంతో శుక్రవారం కలెక్టర్ ఢిల్లీ రావు, స్థానిక శాసనసభ్యులు సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, జిల్లా డిఎంహెచ్ఓ సుహాసిని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలోని బాధితులను పరామర్శించారు.



అనంతరం మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి ప్రధానంగా నీటి సరఫరా చేసే బావిని అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మంచినీటి శాంపిళ్లను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు తెలిపారు. గ్రామంలో ఫ్లోరైడ్ 1.6గా ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తెలిపారని చెప్పారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, మరో శిబిరం ఏర్పాటు చేసే ఆలోచన ఉందని చెప్పారు. జగ్గయ్యపేటలో మొత్తం 17 కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 14 కేసులకు ప్రస్తుతం జగ్గయ్యపేటలో, మరో మూడు కేసులకు విజయవాడ ఆంధ్ర హాస్పిటల్, జిజిహెచ్‌లలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌ఎంపిలు తమ వద్దకు వచ్చిన రోగులకు ప్రధమ చికిత్స చేసి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించాలని సూచించారు. అలాకాకుండా రెండు మూడు రోజులు తమ వద్దే ఉంచుకుని చికిత్స చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షేర్‌మహ్మద్ పేటలో నాలుగు, జగ్గయ్యపేటలో మరికొన్ని అతిసార కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అతిసారపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రత్యేక వైద్య శిబిరాలు పెట్టాలి, కృష్ణానది నీటిని అందించాలి

కలెక్టర్‌కు సిపిఎం నేతల వినతి

షేర్ మహ్మద్ పేట గ్రామానికి వచ్చిన కలెక్టర్ డిల్లీరావును సిపిఎం మండల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం, పట్టణానికి కృష్ణా జలాలను అందించాలని డిమాండ్ చేశారు. ఏడెనిమిదేళ్లుగా ఇందుకోసం సిపిఎం పోరాడుతోందన్నారు. అతిసార ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కాకనబోయిన లింగారావు, కోట రవికుమార్, కాకనబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు, జయంతిపురం, రామచంద్రునిపేట గ్రామాలతోపాటు జగ్గయ్యపేట పట్టణంలో ప్రజలు వాంతులు, విరేచనాలు, అతిసారతో బాధపడు తున్నారని, ఆయా గ్రామాలు, పట్టణంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆయా బాధితులకు చికిత్స అందించాలని సిపిఎం నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, కోటా కష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట మోడల్ కాలనీలో వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న గడ్డం సోములును శుక్రవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎంపిడిఒ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఎంపిడిఒను, బూచవరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ షేర్ మహమ్మద్ పేటలో సుమారు 10 మంది అతిసారతో బాధపడుతున్నారని, వీరిలో కొంతమంది ఖమ్మం, విజయవాడ, జగ్గయ్యపేట ఆస్పత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్నారని అన్నారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, డ్రైనేజీల్లో పూడిక తీయాలని, ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని కోరారు. అతిసార ప్రబలటానికి గల కారణాలను అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు.



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

భయపడాల్సిన అవసరం లేదు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని

పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా అతిసార కేసులు నమెదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని, వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ అతిసార ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం అర్ధరాత్రి సందర్శించి ఆయా ప్రాంతాల్లో పర్యటించి వ్యాధి నివారణా చర్యలు చేపట్టారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి, బూదవాడ, జగ్గయ్యపేట పట్టణం, షేర్ మహమ్మద్ పేట ప్రాంతాల్లో కొంతమంది విరోచనాలతో బాధపడుతున్నారని తెలిపారు. బాధితులు స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. పానీపూరి, హోటళ్లలో చికెన్ బిర్యానీలు, తినుబండారాలు తిన్నడం, కొన్ని ప్రాంతాల్లో తాగునీరు కలుషితం కావడం, ఉష్ణోగ్రతల్లో తేడాలు రావడం వంటి కారణాలతో అతిసార కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని, బయట తినుబండారాలను కాకుండా ఇంట్లో వండుకున్న వంటలను తిన్నాలని ఆమె సూచించారు. ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ప్రభుత్వాస్పత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇప్పటికే అతిసార నివారణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



రోగులను పరిశీలిస్తున్న సుహాసిని

మంచినీటి ట్యాంకులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



పట్టణంలోని మంచినీటి ట్యాంకులను, మెయిన్ హెడ్ వాటర్ వర్క్స్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. పట్టణంలో నమోదవుతున్న అతిసార కేసులపై మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసి స్టెంట్ ఇంజినీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శివ కోటేశ్వరరావు, ఎఇ హనుమంత రావు పాల్గొన్నారు.

వివిధ ఆస్పత్రుల్లో 26 మందికి చికిత్స

అతిసార ప్రబలి 26 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో 14 మంది జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రితో పాటు పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో 8 మంది కోలుకుని ఇళ్లకు వెళ్లారు. మరో నలుగురిని మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాస్పతికి తరలించినట్లు బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఎం.విజయలక్ష్మి (జగ్గయ్యపేట), వై.కీర్తి, డి.గౌతమి, టి.నాగలక్ష్మి, వై.మరియమ్మ (వత్సవాయి మండలం మక్కపేట), సిహెచ్.మహా లక్ష్మయ్య (వత్సవాయి మండలం చిట్యాల), పి.దివ్యశ్రీ (వత్సవాయి మండలం కాకరవాయి), షేక్ నాగుర్‌బీ (వత్సవాయి మండలం మంగొల్లు), జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేటకు చెందిన జి చంద్రశేఖర్, సుజాత, పూజ, త్రివేణి, కవిత ఉన్నారు.

మంచం పట్టిన వత్సవాయి మండలం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం మంచం పట్టింది. మండలంలో మక్కపేట, డబ్బాగుపల్లి, చిట్యాల, వత్సవాయి గ్రామాల ప్రజలు అతిసార బారినపడ్డారు. వీరంతా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిట్యాలకు చెందిన రాయల వెంకటేశ్వరు (60), గౌతమి అనే మహిళను జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే డబ్బాకుపల్లి గ్రామంలో కందుకూరి నాగలక్ష్మి (35) కూడా గురువారం నుండి వాంతులు విరోచనాలు బాధపడటంతో వత్సవాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ నుండి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మక్కపేటలో 11 ఏళ్ల బాలిక దారావత్, ఒకే ఇంటికి చెందిన ఎంగ్రాతి రాజు (45), ఆయన భార్య మరియమ్మ, వారి కుమార్తె కీర్తి (15)తోపాటు మరో కుటుంబానికి చెందిన పిల్లాం నాగలక్ష్మి (40), ఆమె భర్త కొండ వాంతులు, విరోచనాలతో బాధపడుతుండగా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరికొందరు విజయవాడ తరలించారు.

ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య పరామర్శ

కోలుకున్న ఇరువురు చిన్నారులు : గొల్లపూడిలో ఇద్దరు మహిళలకు చికిత్స

ప్రజాశక్తి - భవానీపురం

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో రెండు రోజుల క్రితం అతిసార వ్యాధి బారిన పడి అస్వస్థతకు గురైన ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు విజయవాడ సమీపంలోని గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేటలో మేడా వెంకటేశ్వర్లు, మేడా నాగమణి, వల్లంకొండ సాయిరాం, వల్లంకొండ రేష్మా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈనెల 19న మేడా నాగమణి (26), ఆమె ఇద్దరు పిల్లలు మేడా జస్సిక (7), రేషి (10), అలాగే వల్లంకొండ రేష్మా (19)లకు అతిసార వ్యాధి ప్రబలింది. వాంతులు, విరేచనాలు కావటంతో జగ్గయ్యపేటలోని రెండు ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈనెల 19, 20 తేదీల్లో చికిత్స పొందారు. చిన్నారులైన మేడా జస్సిక, రేషి కోలుకున్నారు. అయితే ఇద్దరు మహిళలు మేగా నాగమణి, వల్లంకొండ రేష్మా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో గురువారం రాత్రి గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నికలడగా ఉందని వైద్యులు తెలిపారు. రేష్మా గర్భిణి కావడంతో ఆమెకు మరింత మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. **వన్‌టౌన్ :** అతిసారతో బాధపడుతూ విజయవాడ గొల్లపూడిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ శుక్రవారం పరామర్శిం చారు. పట్టణానికి చెందిన షేక్ రేష్మ, మండలంలోని షేర్ మహమ్మద్ పేటకు చెందిన నాగమణి అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ కమిషనర్ ఫోన్ ద్వారా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

